ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాల్లో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 9951775293

VIGNAN PATRIKA
APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 38 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి శుక్రవారం 06 మార్చి 2026 పేజీలు : 04 వెల : 02

## కొత్త జిల్లాల ప్రాతిపదికన జడ్పీ ఎన్నికలు..!



- అభివృద్ధి కార్యక్రమాలకు చెట్లు, వృక్షాలను తొలగిస్తే తగిన ప్రత్యామ్నాయం ..!
- మొక్కలకు జియో ట్యాగింగ్ ..!
- స్థానిక సంస్థల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం ..!
- శాసనసభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..!

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జడ్పీ ఎన్నికలను విభజించిన జిల్లాల ప్రాతిపదికన నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఇందుకు అనుగుణంగా కసరత్తు జరుగుతోందని.. పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పంచాయతీల పునర్విభజనపైనా న్యాయపరమైన అడ్డంకులు ఏవీ లేవని చెప్పారు. "స్థానిక సంస్థల స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అసెంబ్లీ లో స్పష్టం చేశారు పవన్... అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సంస్థలను బలోపేతం చేసే చర్యలను తీసుకున్నాం అన్నారు..

## 'వందేళ్లకు పైబడిన చెట్లు కొట్టేయడం ఆవేదన కలిగిస్తోంది'

ప్రత్యేక పాలసీ తీసుకొస్తామన్న పవన్?
కొట్టేసిన చెట్లను మళ్లీ తిరిగి నాటేలా పాలసీని రూపొందిస్తామన్న పవన్ కల్యాణ్
సామాజిక బాధ్యత కింద పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపడతామని హామీ

వందల ఏళ్ల వయసున్న చెట్లను తొలగించడం నాకు కూడా చాలా బాధగా అనిపిస్తుంది. రోడ్డు పునరుద్ధరణలో అటువంటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపడతాం. గౌరవ సభ్యులు ప్రస్తావించిన జిల్లా పరిషత్?ల ఏర్పాటు వచ్చే ఎన్నికల నాటికి పూర్తి చేస్తాం. అలాగే మొక్కలకు జియో టాగ్?లు పెట్టే ఏర్పాటు చేస్తున్నాం. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ దిశగా తీసుకునే చర్యల గురించి పూర్తి వివరాలు మీకు తెలియజేస్తాం.?'

- పవన్ కల్యాణ్, ఉపముఖ్యమంత్రి



## మగ్గం మీదే నేసే వస్త్రాలనే కొనుగోలు చేస్తాం

-రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
-ఎమ్మెల్యేలు, అధికారులతో కీలక భేటీ
- చేనేత రంగ అభ్శివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సవిత
-చేనేత సమస్యలపై కీలక భేటీ



అమరావతి : మగ్గం మీదే నేసే వస్త్రాలను మాత్రమే ఆప్కో ద్వారా కొనుగోలు చేస్తామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. ఆప్కో బ్రాండ్ మరింత పెంచేలా షో రూమ్ ల్లో నాణ్యమైన చేనేత వస్త్రాలను మాత్రమే విక్రయించనున్నామన్నారు. గురువారం విజయవాడలోని ఓ ప్రైవేటు హెటల్ లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 70 చేనేత సహకార సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర చేనేత, జౌళి శాఖాధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రూ.కోటీ 70 లక్షల విలువైన చేనేత వస్త్రాలను ఈ సమావేశానికి చేనేత సహకార సంఘాల ప్రతినిధులు తీసుకొచ్చారు. వాటిని పరిశీలించిన అధికారులు, కేవలం మగ్గంపైనే నేసిన రూ.కోటీ 40 లక్షల విలువైన చేనేత వస్త్రాలను అక్కడికక్కడే కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు.

## విస్తరిస్తున్న యుద్ధం!

- ★ పశ్చిమాసియాలో తీవ్రతరమవుతున్న ఉద్రిక్తతలు
- ★ అజర్‌బైజాన్ ఎయిర్‌పోర్ట్, స్కూల్‌పై ఇరాన్ దాడులు
- ★ ఇరాన్‌కు గట్టిగా బదులిస్తాం: అజర్‌బైజాన్ హెచ్చరిక
- ★ తమ నౌకను ముంచిన అమెరికాపై ఇరాన్ ప్రతీకారం
- ★ పర్షియన్ గల్ఫ్‌లోని అమెరికా ట్యాంకర్‌పై క్షిపణి దాడి
- ★ కువైట్ సమీపంలో మరో ట్యాంకర్‌ను పేల్చేసిన ఇరాన్
- ★ ఇరాన్ దాడుల వేళ.. అణు క్షిపణిని పరీక్షించిన అమెరికా
- ★ ఇరాన్‌లోని ఐఆర్‌జీసీ స్థావరంపై ఇజ్రాయెల్ భీకర దాడి
- ★ ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతిపై భారత్ సంతాపం
- ★ ఇరాన్ ప్రతీకార జ్వాల
- ★ ఆరు రోజుల్లో 1,230 మంది మృతి
- ★ అణ్వాయుధ ప్రోగ్రామ్ నిలిపివేత.. స్పష్టత



★ ట్రంప్ చర్యకు సెనెట్ ఆమోదం

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు అంతకంతకూ విస్తరిస్తున్నాయి. నిన్న యూఏఈ, కువైట్, బహ్రెయిన్, ఖతార్, సౌదీ అరేబియా, జోర్డాన్ వంటి గల్ఫ్ దేశాలకు యుద్ధం విస్తరించగా.. తాజాగా ఇప్పుడు ఆసియా-ఐరోపా సరిహద్దు దేశం అజర్‌బైజాన్‌కూ పాకాయి. అజర్‌బైజాన్‌లోని నఖీచేవాన్ ఎయిర్‌పోర్టుతో పాటు మరో స్కూల్ ప్రాంగణంలో ఇరాన్ డ్రోన్ దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో పెద్దయెత్తున మంటలు చెలరేగాయి.

### సమస్యలకు సైనిక చర్యలు పరిష్కారం కాదు

## యుద్ధాలకు ముగింపు పలకాలి: మోదీ

- సైనిక చర్యలతో సమస్యలకు పరిష్కారం రాదన్న ప్రధాని
- శాంతి, సంభాషణ, రాజనీతికే భారత్ ప్రాధాన్యం
- ఫిన్లాండ్‌తో డిజిటల్, సస్టైనబిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యం
- పరస్పర గౌరవం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలి
- సాంకేతిక, ఆర్థిక సహకారానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది
- గ్రీన్ టెక్నాలజీ రంగంలో సహకారానికి నిదర్శనాలంటూ!
- దేశాలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు
- ఐరాసలో భారత్‌కు స్థానం అత్యంత అవసరం!
- వాణిజ్యాన్ని రెట్టింపు చేయడం లక్ష్యంగా!



ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, భద్రతా ఉద్రిక్తతల నేపథ్యంలో శాంతి, సంభాషణల ద్వారానే సమస్యలకు పరిష్కారం సాధ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయని, సైనిక చర్యలకన్నా చర్చలు, రాజనీతే శాశ్వత పరిష్కారమని అన్నారు. దిల్లీలోని హైదరాబాద్ హౌస్?లో గురువారం ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్?తో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

## నిప్పు రవ్వతో చెలరేగిన మంటలు

- ★ బాచుపల్లిలో 33 ఫర్నీచర్ షాపులు దగ్ధం
- ★ హైదరాబాద్ బాచుపల్లిలో నిన్నరాత్రి భారీ అగ్నిప్రమాదం
- ★ నిజాంపేట్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ నుంచి చెలరేగి ఫర్నీచర్ షాప్‌కు అంటుకున్న మంటలు
- ★ ఒక్కో ఫర్నీచర్ షాప్‌లో రూ.30 లక్షల వరకు సామగ్రి ఉంటుందన్న నిర్వాహకులు

"ఈ అగ్నిప్రమాదంలో ఫర్నీచర్ షాప్స్ కాలిపోయాయి. రోడ్డు పక్కన ఫర్నీచర్ దుకాణాలు పెట్టుకుని తయారు చేస్తుంటారు. షెడ్డు వేసుకుని ఫర్నీచర్ వ్యాపారం చేస్తుంటారు. ప్రమాదం ధాటికి అవి కూడా కూలిపోయాయి. వాటి కింద కూడా కొన్ని మంటలు ఉన్నాయి. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. ఎవరికీ గాయాలు కాలేదు. కేవలం ఆస్తి నష్టం జరిగింది. ఈ సమ్మర్‌లో వాళ్లు షాప్స్‌కు మధ్యన కొంత గ్యాప్ మెయింటెన్ చేయాలి. అగ్నిమాపక సాధనాలు కూడా పెట్టుకోవాలి " - శ్రీనివాస్, కూకట్‌పల్లి ఏడీఎఫ్‌వో



## సుఖోయ్ మిస్సింగ్

భారతీయ వైమానిక దళానికి చెందిన సుఖోయ్ ఎస్‌యూ-30ఎంకేఐ యుద్ధ విమానం గురువారం సాయంత్రం అస్సాంలో అదృశ్యమైంది. అస్సాంలోని జోర్హాట్ నుంచి బయల్దేరిన యుద్ధ విమానం రాత్రి 7.42 గంటల తర్వాత రాడార్ కాంటాక్ట్‌ని కోల్పోయింది. వెంటనే ఐఏఎఫ్ గాలింపు, సహాయక చర్యలను చేపట్టింది. కనిపించకుండా పోయిన ఫైటర్ జెట్ ఆచూకీ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని ఐఏఎఫ్ ఎక్స్‌లో వెల్లడించింది. 2000 దశకం ప్రారంభంలో భారతీయ వైమానిక దళం అమ్ములపొదిలో చేరిన సుఖోయ్ ఎస్‌యూ-30ఎంకేఐ యుద్ధ విమానం వైమానిక దళానికి వెన్నెముకగా నిలుస్తున్నది. ఈ ట్విన్ ఇంజిన్, మల్టీరోల్ ఫైటర్ జెట్‌ని రష్యా అభివృద్ధి చేయగా, భారతీయ, ఫ్రెంచ్, ఇజ్రాయెలీ ఏవియోనిక్స్ ఆయుధ వ్యవస్థలు ఇందులో మిళితమై ఉన్నాయి.



## లొంగిపోనున్న 100 మంది మావోయిస్టులు

- ★ ఒకట్రెండు రోజుల్లో లొంగిపోనున్న మావోయిస్టులు
- ★ జాబితాలో 100 మందికి పైగా మావోయిస్టులు
- ★ ఒకట్రెండు రోజుల్లో పెద్ద సంఖ్యలో లొంగిపోనున్న సాయుధ మావోయిస్టులు
- ★ రాష్ట్ర చరిత్రలోనే అతి పెద్ద లొంగుబాటు కానుందని సమాచారం
- ★ 100 మందికి పైగా మావోయిస్టులు జనజీవనస్రవంతిలో కలిసే అవకాశం
- ★ జనజీవన స్రవంతిలో 591 మంది మావోయిస్టులు



# నిప్పు రవ్వతో చెలరేగిన మంటలు

హైదరాబాద్ బాచుపల్లిలో మంగళవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. నిజాంపేట్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ నుంచి చెలరేగిన ఓ నిప్పు రవ్వ దాదాపు 30కి పైగా కుటుంబాల భవిష్యత్తును బుగ్గిపాలు చేసింది. స్థానికుల కథనం ప్రకారం మొదటగా ట్రాన్స్?ఫార్మర్? నుంచి నిప్పు రవ్వ ఏర్పండి అది క్రమంగా మంటగా మారి దగ్గరలోని ఫర్నీచర్ షాప్‌కు అంటుకుంది. అనంతరం పక్కనే ఉన్న మరిన్ని దుకాణాలకు వేగంగా వ్యాపించింది.

**33 ఫర్నీచర్ దుకాణాలకు తీవ్ర నష్టం :** సోఫాలు మండే స్వభావం ఉన్న వస్తువులకు మంటలు అంటుకుని ఇంకా ఎక్కువగా చేలరేగింది. ఈ ప్రమాదం కారణంగా ఏకంగా 33 ఫర్నీచర్ దుకాణాలు కాలిబూడిదయ్యాయి. ఆ ప్రాంతంలో మొత్తం 43 తాత్కాలిక దుకాణాలు ఉన్నట్లు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో పలు ద్విచక్రవాహనాలు, సామగ్రి, డబ్బు, బంగారు ఆభరణాలు అగ్నికి ఆహుతి అయ్యాయి.

**మంటల్లో షాపులను చూసి బోరున విలపించిన నిర్వాహకులు :** ఒక్కో ఫర్నీచర్ షాప్‌లో సుమారు రూ.30 లక్షల విలువైన సామగ్రి ఉంటుందని దుకాణాల నిర్వాహకులు చెబుతున్నారు. సోఫాలు, బెడ్లు, కుర్చీలు, కిటికీలు, తలుపులు, ఇతర కలప వస్తువులు కూడా బాడిదయ్యాయి. కళ్ల ముందే కాలిపోతున్న విలువైన ఆస్తులను కాపాడుకోలేక నిర్వాహకులు బోరున విలపించిన తీరు చూసిన వారిని కంటతడి పెట్టిస్తుంది. మంగళవారం రాత్రి పదిన్నర తర్వాత ఈ ప్రమాదం అకస్మాత్తుగా సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని ఆరు ఫైరింజన్లతో మంటలు అదుపు చేశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోడవంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. బాచుపల్లి అగ్ని ప్రమాద సంఘటన స్థలాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. దగ్ధమైన ఫర్నిచర్ దుకాణాలను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రహదారికి ఇరువైపులా అనుమతులు లేని దుకాణాలు కావడంతో బీమా లాంటివి ఉండవని తెలిపారు. రోడ్డు పక్కన తాత్కాలికంగా దుకాణాలు ఏర్పాటు చేసే ముందు యాజమాన్యాలు ఒకటి రెండు సార్లు ఆలోచించుకోవాలని సూచించారు. అగ్నిమాపక శాఖ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, భద్రతా ప్రమాణాలను అమలు చేయాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం జరిగిన భారీ నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు ఆర్థిక సహాయం అందేలా ప్రయత్నిస్తామని వెల్లడించారు.

“ఈ అగ్నిప్రమాదంలో ఫర్నీచర్ షాప్స్ కాలిపోయాయి. రోడ్డు పక్కన ఫర్నీచర్ దుకాణాలు పెట్టుకుని తయారు చేస్తుంటారు. షెడ్డు వేసుకుని ఫర్నీచర్ వ్యాపారం చేస్తుంటారు. ప్రమాదం ధాటికి అవి కూడా కూలిపోయాయి. వాటి కింద కూడా కొన్ని మంటలు ఉన్నాయి. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. ఎవరికీ గాయాలు కాలేదు. కేవలం ఆస్తి నష్టం జరిగింది. ఈ సమ్మర్‌లో వాళ్లు షాప్స్‌కు మధ్యన కొంత గ్యాప్ మెయింటెన్ చేయాలి. అగ్నిమాపక సాధనాలు కూడా పెట్టుకోవాలి “ **-శ్రీనివాస్, కూకట్‌పల్లి ఏడీఎఫ్‌వో**

“స్టార్టింగ్ షాప్ నుంచి మూడో షాప్ దగ్గర కరెంట్ స్తంభం ఉంది. అక్కడి నుంచి నిప్పు రవ్వ పడినట్లు తెలిసింది. నా భార్య చెప్పింది. క్షణాల్లోనే మంటలు మొత్తం వేగంగా వ్యాపించాయి. మొత్తం కాలిపోతుంటే నా భార్య ఏడుస్తూ బయటకు పరుగెత్తింది. మొత్తం 43 షాపుల్లో 33 పూర్తిగా కాలిపోయాయి. వాటిలో ఒక్కో దాంట్లో రూ.30 లక్షల విలువైన సామాగ్రి ఉంటుంది. కొన్ని షాపుల్లో ఇంకా ఎక్కువగా కూడా ఉండే అవకాశం ఉంది” -దుకాణదారుడు

“మాకున్నది ఒకటే షాపు. తగలబడిపోతుందని కట్టుబట్టలతో బయటికి వచ్చాం. అన్నీ షాపుల్లో ఎన్ని కాలిపోయాయో ఏమో తెలియదు. కరెంటు వల్లే ఈ ప్రమాదం జరిగింది” **-స్థానికురాలు**

## సమస్యలకు సైనిక చర్యలు పరిష్కారం కాదు

# యుద్ధాలకు ముగింపు పలకాలి: మోదీ

“ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితి దశలో ఉంది. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయి. చట్టపరమైన వ్యవస్థ, సంభాషణ, రాజనీతిపై భారత్, ఫిన్లాండ్ నమ్మకం ఉంచుతున్నాయి” అని తెలిపారు.

**పరస్పర గౌరవం ద్వారా సమస్యలను!**

ఏ సమస్యకూ సైనిక ఘర్షణలతో పరిష్కారం రాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధమైనా, పశ్చిమాసియా సంక్షోభమైనా వీలైనంత త్వరగా ముగియాలని, శాంతి నెలకొల్పే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ తెలిపారు. అంతర్జాతీయ చట్టాలు, పరస్పర గౌరవం, శాంతియుత జీవనం ఆధారంగా పరిష్కారాలు కనుగొనాలని సూచించారు ప్రధాని.

**సాంకేతిక, ఆర్థిక సహకారానికి కొత్త ఉత్సాహాన్ని!**

అదే సమయంలో భారత్-- ఫిన్లాండ్ ద్వైపాక్షిక సంబంధాలను కొత్త దశకు తీసుకెళ్తున్నట్టు వెల్లడించారు మోదీ. డిజిటలైజేషన్, సస్టైనబిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ టెలికాం, క్లీన్ ఎనర్జీ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో కలిసి పనిచేయనున్నట్టు తెలిపారు. ఆ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సహకారానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు.

**గ్రీన్ టెక్నాలజీ రంగంలో సహకారానికి నిదర్శనాలంటూ!**

వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక మార్పిడి పెరగడానికి తాజా ఒప్పందాలు దోహదపడతాయని ప్రధాని పేర్కొన్నారు. ఫిన్లాండ్ కంపెనీలు భారత అభివృద్ధిలో ఇప్పటికే కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ముఖ్యంగా నోకియా మొబైల్ ఫోన్లు, టెలికాం నెట్‌వర్క్‌లు కోట్లాది భారతీయులను అనుసంధానించాయని చెప్పారు. అదేవిధంగా ఫిన్లాండ్ ఆర్కిటెక్ట్‌ల సహకారంతో చెనాబ్ నది పై ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన నిర్మించామని వివరించారు. అసోంలోని నుమాలిగఢ్?లో బాంబూ నుంచి బయోఎథనాల్ తయారు చేసే అతిపెద్ద రిఫైనరీని కూడా రెండు దేశాల భాగస్వామ్యంతో నిర్మించామని తెలిపారు. ఇవి గ్రీన్ టెక్నాలజీ రంగంలో సహకారానికి నిదర్శనాలని చెప్పారు.

**దేశాలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు**

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ ఏడాది వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరమ్‌ను భారత్‌లో ఫిన్లాండ్‌తో కలిసి నిర్వహించనున్నట్టు ప్రకటించారు. దీని ద్వారా సస్టైనబిలిటీపై కొత్త ఆలోచనలు, పెట్టుబడులు ఆకర్షించవచ్చని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోవాలంటే గ్లోబల్ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని కూడా ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో నిర్మూలించేందుకు దేశాలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

**ఐరాసలో భారత్?కు స్థానం అత్యంత అవసరం!**

ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వ్యవస్థ మార్పు దశలో ఉందని, గ్లోబల్ సౌత్ దేశాలు భవిష్యత్ దిశను నిర్ణయిస్తాయని తెలిపారు. భారత్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలంటూ బహిరంగ మద్దతు ప్రకటించారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్‌కు స్థానం అత్యంత అవసరమని అన్నారు.

# లొంగిపోనున్న 100 మంది మావోయిస్టులు

తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఇది అతి పెద్ద లొంగుబాటు కానుందని సమాచారం. 100 మందికి పైగా మావోయిస్టులు జనజీవనస్రవంతిలో కలవనుండగా వారిలో పీఎల్?జీఏ కేడర్‌తో పాటు అగ్రనేతల అంగరక్షకులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

దాదాపు వంద మందికి పైగా సాయుధులు పోలీసులు సమక్షంలో జనజీవన స్రవంతిలో కలవడంతో పాటు 60కి పైగా ఆయుధాలను అప్పగించనున్నట్లు సమాచారం. 2002లో ఉమ్మడి రాష్ట్రంలో జనశక్తి కరీంనగర్ జిల్లా కార్యదర్శి రణధీర్ నేతృత్వంలో 46 మంది నక్సలైట్లు లొంగిపోవడమే ఇప్పటివరకు ఉన్న రికార్డు. గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పదుల సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయినా వారంతా మిలిటెంట్లు, సానుభూతిపరులు మాత్రమే ప్రస్తుతం లొంగిపోనున్నది. మావోయిస్టు పార్టీలో కీలకమైన మిలిటరీ శిక్షణ పొందిన పీఎల్?జీఏ కేడరే కావడంతో ప్రాధాన్యం సంతరించుకొంది.

ఇటీవలే మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ కార్యదర్శి తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీతో పాటు అగ్రనేతలు మల్లా రాజిరెడ్డి ఎలియాస్ సంగ్రామ్, బడే చొక్కారావు ఎలియాస్ దామోదర్, నూనె నర్సింహారెడ్డి ఎలియాస్ గంగన్నల లొంగుబాటు ద్వారా మావోయిస్టు కార్యకలాపాల నియంత్రణలో పట్టు నిరూపించుకున్న తెలంగాణ పోలీసులు తాజాగా జరగనున్న లొంగుబాటుతో తమదైన ముద్రను సొంతం చేసుకోనున్నారు. లొంగిపోనున్న సాయుధ మావోయిస్టుల్లో పై నలుగురు అగ్రనేతలకు అంగరక్షకులుగా వ్యవహరించిన సాయుధులతో పాటు కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కేడర్ ఉన్నారు. తెలంగాణ, చత్తీస్‌గఢ్ రాష్ట్ర కమిటీ సౌత్‌బస్తర్ కమిటీలకు నేతృత్వం వహించిన వారూ ఉన్నారు. వీరిలో సింహభాగం చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందినవారే ఉన్నారు.

ఆపరేషన్ కగార్ ఉద్ధృతమైన నేపథ్యంలో 2024 ఆగస్టులో మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు గణపతి, బస్వరాజ్, దేవీ సహా అందుబాటులో ఉన్న కేంద్రకమిటీ సభ్యులు సమావేశమై కీలక తీర్మానం చేసుకున్నారు. చత్తీస్‌గఢ్ అడవుల్లో ఉన్న మావోయిస్టు కేడర్ అర్బన్ షెల్టర్లకు వెళ్లి తలదాచుకోవాలని నిర్ణయించుకున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విధించిన 2026 మార్చి 31 డెడ్లైన్ గడువు ముగిసిన తర్వాత దండకారణ్యానికి తిరిగి వచ్చి తదుపరి కార్యాచరణపై సమీక్షించుకోవాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే పలువురు మావోయిస్టులు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి తలదాచుకున్నారు. అనంతర పరిణామాల్లో అక్కడి పోలీసులు వారిని అరెస్ట్ చేశారు.

మరోవైపు తెలంగాణాలోని ములుగు, ఆసిఫాబాద్ అడవుల్లోనూ పలువురు మావోయిస్టులు రోజుల తరబడి మకాం వేశారు. ఈ నేపథ్యంలో కొద్దిరోజుల క్రితం ఆసిఫాబాద్ అడవుల్లో 20మందికి పైగా మావోయిస్టుల కదలికలు గుర్తించిన నిఘావర్గాలు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. గ్రేహౌండ్స్ దళాలతో కలిసి కూంబింగ్ చేసిన క్రమంలో.. మావోయిస్టుల ఆచూకీ లభించడంతో గంటలపాటు సంప్రదింపులు జరిపిన అనంతరం వారిని లొంగిపోయేలా చేశారు. తాజాగా వారి లొంగుబాటు చూపించనున్నట్లు తెలిసింది.

**జనజీవన స్రవంతిలో 591 మంది మావోయిస్టులు :** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. రాష్ట్రంలో ఈమధ్య అజ్ఞాతాన్ని వీడి బయటకు వచ్చిన మావోయిస్టు నాయకుల విషయం కూడా చర్చకు వచ్చింది. మిగిలిన మావోయిస్టు నాయకుల లొంగుబాటు, వారి పునరావాసం సంబంధించిన విషయాలను సీఎం ఈ సమావేశంలో వివరించారు. రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో గణనీయమైన మార్పులు వచ్చాయని మొత్తం 591 మంది మావోయిస్టులు తెలంగాణ రాష్ట్రంలో ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిసిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కాలంలో పలువురు మావోయిస్టు అగ్రనేతలు కూడా సాధారణ జీవితం గడిపేందుకు ముందుకు రావడం శుభపరిణామమని, వీరందరికీ ప్రభుత్వం తరఫున కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. వెనుకబడిన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు కేంద్రం అందించే మద్దతు గురించి కూడా చర్చించారు.

# మగ్గం మీదే నేసే వస్త్రాలనే కొనుగోలు చేస్తాం

ఆప్కో బ్రాండ్ ను మరింత విస్తరించే క్రమంలో ఆయా షో రూమ్ ల్లో కేవలం మగ్గం మీద నేసే చేనేత వస్త్రాలను మాత్రమే విక్రయించనున్నామన్నారు. పవర్ లూమ్ మగ్గాల మీద నేసే వస్త్రాలను ఆప్కో షో రూమ్ ల్లో విక్రయించేది లేదని స్పష్టం చేశారు. దీనిలో భాగంగానే మగ్గం మీద నేసే చేనేత వస్త్రాలను మాత్రమే చేనేత సహకార సంఘాల నుంచి కొనుగోలు చేస్తామన్నారు. ఈ నిర్ణయం వల్ల నేతన్నలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఏడాది పాటు ఉపాధి లభించే అవకాశం కలుగుతుందన్నారు. అదే సమయంలో వినియోగదారులకు నేతన్నలు నేసే నాణ్యమైన చేనేత వస్త్రాలు లభిస్తాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆప్కో షో రూమ్ ల్లో పవర్ లూమ్ చేనేత వస్త్రాలను విక్రయించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇకపై ఆప్కో ఇమేజ్ పెంచేలా నేటి ట్రెండ్ కు అనుగుణంగా నేతన్నలు చేనేత రెడీమేడ్ దుస్తుల తయారీపైనా దృష్టి పెట్టాలన్నారు. ఆసక్తి కలిగిన వారికి ఉచిత శిక్షణ సైతం అందిస్తున్నామన్నారు. ఇప్పటికే ఈ కామర్స్ ద్వారా ఆన్ లైన్ అమ్మకాలు ప్రారంభించామని, ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని మంత్రి సవిత వెల్లడించారు.

**చేనేత సమస్యలపై కీలక భేటీ**

చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. దీనిలో భాగంగా నేతన్నల సమస్యల పరిష్కారంతో చేనేత రంగ అభివృద్ధిపై ఎమ్మెల్యేలు జయనాగేశ్వరరెడ్డి, జోగేశ్వరరావు, కృష్ణప్రసాద్, షాజహాన్ బాషాతో పాటు ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, అధికారులతో మంత్రి సవిత గురువారం రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ భేటీ అయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల కాలంలో చేనేతల అభివృద్ధికి చేపట్టిన పథకాలను మంత్రి సవిత వివరించారు. నూతన టెక్స్ టైల్స్ విధానం రూపకల్పనతో రాష్ట్రంలో చేనేత రంగానికి కొత్త శకం మొదలైందన్నారు. నేతన్నల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ఈ సందర్భంగా పలు చేనేత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రి సవితకు ఎమ్మెల్యేలు వినతి పత్రాన్నిఅందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రధాన ముఖ్యకార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి తదితరులు పాల్గొన్నారు.

# విస్తరిస్తున్న యుద్ధం!

ఈ దాడులను అజర్‌బైజాన్ తీవ్రంగా ఖండించింది. తమ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడుకొనే క్రమంలో ఇరాన్‌కు త్వరలోనే గట్టిగా బదులిస్తామని అజర్‌బైజాన్ రక్షణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. మరోవైపు తమ యుద్ధ నౌక ఐరిస్ దేనాపై అమెరికా దాడులను తీవ్రంగా పరిగణించిన ఇరాన్.. అగ్రరాజ్యానికి చెందిన ట్యాంకర్‌ను పేల్చేసింది. ఇదిలాఉండగా ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతిపై భారత్ సంతాపం వ్యక్తం చేసింది.

**ఇరాన్ ప్రతీకార జ్వాల**

ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్ దేనాపై అమెరికా దాడిని ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ తీవ్రంగా ఖండించారు. దీనికి తగిన ప్రతీకారం తీర్చుకొంటామని హెచ్చరించారు. ఆయన ప్రకటన వెలువడిన కొద్దిసేపట్లోనే పర్షియన్ గల్ఫ్‌లోని అమెరికాకు చెందిన ఓ ట్యాంకర్‌పై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. దీంతో నౌక నుంచి పెద్దయెత్తున మంటలు చెలరేగాయి. ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. మరోవైపు, కువైట్ సమీపంలోని జలాల్లో ప్రయాణిస్తున్న ఓ చమురు ట్యాంకర్‌పై ఇరాన్ దాడులు జరిపింది. భారీ పేలుడు శబ్దంతో ట్యాంకర్‌లోని ఇంధనం సముద్రంలోకి ఒలికిపోయింది. ఇంకోవైపు, దోహాలోని పలు ప్రాంతాలపై ఇరాన్ డ్రోన్ దాడులు చేసినట్టు సమాచారం. లెబనాన్‌లోని 80 హెజ్బొల్లా స్థావరాలను ఇరాన్ ధ్వంసం చేసింది. ఐరిస్ దేనాపై దాడులు జరిగి 24 గంటలు గడువకముందే ఇరాన్‌కు చెందిన మరో నౌక శ్రీలంక దిశగా కదులుతున్నట్టు శ్రీలంక మంత్రి నలిందా జయతిస్సా తెలిపారు. తమ దేశ ప్రాదేశిక జలాల దగ్గరలో ఆ నౌక ఉన్నదన్న ఆయన.. నౌకలోని వారి ప్రాణాలను రక్షించేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తామన్నారు. ఈ నౌకపైన కూడా అమెరికా దాడులు చేయవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఆరు రోజుల్లో 1,230 మంది మృతి**

‘ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ’లో భాగంగా గడిచిన 100 గంటల్లో ఇరాన్‌పై 2 వేల దాడులు జరిపి 20 నౌకలను ముంచేశామని అమెరికా ప్రకటించింది. ఉద్రిక్తతలు మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకూ అమెరికా-ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇరాన్‌లో 1,260 మంది పౌరులు మరణించినట్టు ఇరాన్‌కు చెందిన ఓ ఏజెన్సీ వెల్లడించింది. ఘర్షణలు ప్రారంభమైన నాటి నుంచి బుధవారం వరకూ తమ వైమానిక దళం ఇరాన్‌పై 5 వేలకు పైగా బాంబులతో దాడులు చేసిందని ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఈ దాడుల్లో వేలాదిమంది ఇరాన్ సైనికులు మరణించినట్టు తెలిపింది. తమ ఆపరేషన్ మరో రెండు వారాల పాటు కొనసాగవచ్చని అభిప్రాయపడింది. ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ పోర్టులోని ఐఆర్‌జీసీ స్థావరంపై తాజాగా దాడులు జరిపినట్టు ఇజ్రాయెల్ వెల్లడించింది. అమెరికా మద్దతుతో ఇరాన్‌పై యుద్ధానికి తాము సిద్ధమైనట్టు ఉత్తర ఇరాక్‌లోని ఖుర్దు గ్రూప్ ప్రకటించింది.

**అణ్వాయుధప్రోగ్రామ్ నిలిపివేత.. స్పష్టత**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ.. అణ్వాయుధ కార్యక్రమాన్ని ఆపివేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని ఇరాన్ విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి మాజిద్ తఖ్త్ ప్రకటించినట్టు వీడియోలు వైరల్‌గా మారాయి. తాము అణు ప్రోగ్రామ్‌ను నిలిపేయాలంటే.. తమకు సంతృప్తికర ప్రత్యామ్నాయాన్ని అమెరికా ప్రతిపాదించాల్సి ఉంటుందని ఆయన ఓ షరతు పెట్టినట్టు ఆ వీడియోలో ఉన్నది. దీనిపై ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ స్పందించింది. మాజిద్ మాట్లాడిన వీడియో ఇప్పటిది కాదని, అమెరికాతో గతంలో జరిగిన చర్చలకు సంబంధించినదని స్పష్టం చేసింది.

**ట్రంప్ చర్యకు సెనెట్ ఆమోదం**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రమైన వేళ అత్యంత శక్తివంతమైన ఖండాంతర అణు క్షిపణి ‘మినిట్‌మ్యాన్-3’ని అమెరికా ఎయిర్‌ఫోర్స్ గ్లోబల్ స్ట్రైక్ కమాండ్ విజయవంతంగా పరీక్షించింది. అత్యంత కచ్చితత్వంతో ఈ క్షిపణి లక్ష్యాన్ని ఛేదించినట్టు వెల్లడించింది. ఇరాన్‌పై ట్రంప్ సర్కార్ చేపట్టిన సైనిక చర్యకు అమెరికా సెనెట్‌లో మద్దతు లభించింది. ట్రంప్ సైనిక చర్యకు మద్దతుగా 53 మంది ఓటేయగా.. 47 మంది వ్యతిరేకించారు. ఇరాన్‌లో పాలకులు మారేవరకూ అమెరికా ఈ యుద్ధాన్ని కొనసాగిస్తుందని ఇజ్రాయెల్ అధికారి ఒకరు పేర్కొన్నారు. దీనిపై ఇరాన్ తీవ్రంగా మండిపడింది. తమ దేశంలో పాలన మార్పునకు ప్రయత్నిస్తే ఇజ్రాయెల్‌లోని డిమోనా అణుప్లాంట్‌ను పేల్చేస్తామని హెచ్చరించింది.

# ‘వందేళ్లకు పైబడిన చెట్లు కొట్టేయడం ఆవేదన కలిగిస్తోంది’

రాష్ట్రంలో 3 వేల గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్నట్లు గుర్తించడంతో పాటు దాని పరిష్కారానికి చర్యలు చేపట్టామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? తెలిపారు. పంచాయతీరాజ్ శాఖకు రూ.15,485 కోట్లు, గ్రామీణాభివృద్ధిశాఖ రూ.11,217 కోట్లు, అటవీ, సైన్స్ అండ్? టెక్నాలజీ శాఖలకు రూ.713 కోట్లు బడ్జెట్ గ్రాంట్ల కోసం అసెంబ్లీలో పవన్? కల్యాణ్? ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేశ్ మాట్లాడారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీశాఖల్లో పవన్ కల్యాణ్ తీసుకొచ్చిన మార్పులు, జరుగుతున్న అభివృద్ధి గురించి వారి వివరించారు. కొన్ని సూచనలు చేశారు.

**రీ లొకేషన్ కోసం ప్రత్యేక పాలసీ:** ఆ తర్వాత రోడ్ల విస్తరణ సమయంలో అడ్డంగా ఉన్నాయంటూ వందేళ్లకు పైబడిన చెట్లను కొట్టేయడం ఆవేదన కలిగిస్తోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలో చర్చ సందర్భంగా ప్రస్తావించారు. వృక్షాలను కొట్టేయకుండా వేరే దగ్గర వాటిని మళ్లీ నాటితే చిగురిస్తాయని ఈ విధంగా తన నియోజకవర్గంలో చేశామని తన అనుభవాన్ని పంచుకున్నారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రహదారుల విస్తరణ కోసం వందేళ్లకు పైగా వయసున్న వృక్షాలు తొలగించాల్సి రావటం తనను బాధిస్తుందన్నారు. అందుకే వాటిని సురక్షితంగా వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రత్యేక పాలసీ తీసుకు రానున్నట్లు వెల్లడించారు.

**వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి:** నెలరోజుల్లోనే దీనిపై సానుకూల నిర్ణయం వెలువడుతుందన్నారు. స్థానిక ఎన్నికల లోపే కొత్త జిల్లాల్లో జిల్లా పరిషత్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణపైన కూడా దృష్టి పెడతామని అన్నారు. జియో ట్యాగింగ్ ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్? కల్యాణ్? చెప్పారు.

# ఆత్మ విశ్వాసం



సంపదకంటే పది రెట్లు
గొప్పది ఆరోగ్యం
మాటకంటే వంద రెట్లు
గొప్పది మంచితనం
ధనం కంటే వెయ్యి రెట్లు
గొప్పది జీవితం
మనిషికి జీవితంకంటే
గొప్పది ఇంకేముంది?
అన్నింటి కంటే గొప్పది
ఒకటుంది అదే ఆత్మవిశ్వాసం.

మన శక్తి సామర్థ్యలు
మనకి మాత్రమే తెలిస్తే
దాన్నే ఆత్మ విశ్వాసం అంటారు
మనతోపాటు ప్రపంచానికి
కూడా అది ఉపయోగపడితే
దాన్నే కీర్తిప్రతిష్ఠలు అంటారు.

మనిషికి తన సొంత శక్తి
నైపుణ్యం, సామర్థ్యంపై ఉండే
ఆచంచలమైన నమ్మకం
భయం, బెరుకు లేకుండా
సవాళ్ళను ఎదుర్కొంటూ
నిర్ణయాలు తీసుకునే గుణం
వ్యక్తిగత వికాసానికి,
విలాసానికి
మూలాధారమైన దివ్య ఔషదం.

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385

## జై రంగ... జై జై రంగాఅంటూ కదిలిన రంగడి రధోత్సవం..

**-అత్యంత కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్ల నడుమ సాగిన రధోత్సవం**
**-పాల్గొన్న మంత్రి నారాయణ సతీమణి రమాదేవి**
**-శాఖల సమన్వయముతో ముగిసిన రధోత్సవం**

నెల్లూరు సిటీ. మార్చి.. 5/(విజ్ఞాన్ పత్రిక ప్రతినిధి )



ఉత్తర శ్రీరంగం గా పిలువబడే నెల్లూరు తల్పగిరి రంగనాధ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో అత్యంత కీలకమైన స్వామి వారి రధోత్సవం గురువారం అత్యంత వైభవంగా కన్నుల పండుగల జరిగింది..... రాష్ట్ర మంత్రి నారాయణ సతీమణి పొంగురు రమాదేవి రధోత్సవం ప్రారంభిచారు.ఆమే రాధాని లాగారు రథం పై కొలువు తీరిన స్వామి అమ్మవార్లను పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. మొదట రంగనాయకుల పేటనుంచి మొదలై రధోత్సవం దేవస్థానం ఎదురు వీధి గుండా రంగనాయకుల పేట పుర వీదులో భక్తులు రంగనాదస్వామి నామాన్మరణం చేస్తూ రధోత్సవం కొనసాగింది.అడుగు గడుగున్న మొక్కలు చెలించుకున్న భక్తులు... రధం నడుస్తున్నంత సేపు భక్తులు ఎర్రగుమ్మడి కాయలు, ఉప్పు మిరియాలను రధం కింద్ర వేసి మొక్కులు చెల్లించుకున్నారు.రంగనాయకులపేట సంత పేట నాలుగు కాళ్ల మండపం వద్ద కు స్వామి వారు చేరుకోగానే ఎదురు కొల్లు వేదాగిరీ లక్ష్మి నరసింహ స్వామి వారి అలకలసేవా తదుపరి తిరిగి రధం యధా స్థానం కు చేరుకుంది... ఎప్పటికప్పుడు నిఘా వర్గాలు అప్రమత్తత తో గట్టి చర్యలు. రంగనాధ స్వామి బ్రోమహోత్సవలలో కీలకమైన రధోత్సవం పై నిరంతరం నిఘా వర్గాలుఅప్రమత్తం తో నగర పోలీసు అధికారులు గట్టి భద్రత ఏర్పాట్లు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశారు

**భక్తులకు ప్రసాదాలు అన్నదానం.**

రధోత్సవం కు వచ్చునభక్తులకు ములు మూడి బస్టాండ్ నుంచి అడుగగా డుగున్న పలు స్వచ్ఛంద సేవ సంస్థలు ధార్మిక సంఘాలవారు ఎండ తీవ్రతవల్ల ఇబ్బంది కలుగకుండా భక్తులకు సీతల పనియాలు, మజ్జిగ, పెరుగు అన్నం పొంగలి, ప్రసాదం పంపిణీ చేశారు... మరి కొందరు అన్నదానం చేశారు. రంగ నాద భక్త మండలి ఆధ్వర్యంలో దాదాపు వేయి మందికి అన్నదానం చేశారు...

## టిడిపి అనుబంధ కమిటీలలో మహిళలు, యువతకు పెద్దపీట వేయాలి

**- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



కోవూరు /విజ్ఞాన్/( మంగళగిరి)

మంగళ గిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని అనుబంధ విభాగాల కమిటీల నియామకంపై కీలక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొని కమిటీల నియామక విధివిధానాలపై తమ అమూల్యమైన సూచనలు చేశారు. సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతంలో మహిళల పాత్ర అనిర్వచనీయమని పేర్కొన్నారు. అనుబంధ కమిటీలలో మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని అలాగే ఉత్సాహవంతులైన యువతకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రతిపాదించారు. ప్రతి నియోజకవర్గానికి సమాన ప్రాధాన్యతనిస్తూ క్షేత్రస్థాయిలో పార్టీ వాణిని వినిపించేలా కమిటీల కూర్పు ఉండాలని ఆమె సూచించారు. పార్టీ అనుబంధ సంఘాలు సమన్వయంతో పనిచేసినప్పుడే పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామ నారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, ఎమ్మెల్సీ రామ్ భూపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ బీద రవి చంద్ర తో పాటు జిల్లాలోని ఇతర ఎమ్మెల్యేలు పార్టీ ముఖ్య నేతలు కమిటీల రూపకల్పనపై చర్చించి తమ సూచనలు సలహాలు అందజేశారు.

## పెళ్లి అంటే ఒప్పందం కాదు.. ఒక పవిత్ర బంధం

**- విద్యా వ్యవస్థలో కుటుంబ విలువలను పాఠ్యాంశంగా చేర్చాలి.**
**- బాల్యం నుంచే కుటుంబ విలువల బోధన అవసరం.**
**- పెళ్లి పెటాకులైతే.. పిల్లల భవిష్యత్తు అగమ్యగోచరం.**
**- పెరుగుతున్న విడాకులపై ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆందోళన.**

కోవూరు /అమరావతి (విజ్ఞాన్)



ఆంధ్రప్రదేశ్ శాసనసభలో జనాభా పెరుగుదల, లింగ సమానత్వం మరియు సంతానోత్పత్తి రేటు తగ్గుదలపై జరిగిన చర్చలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆసక్తికరమైన అంశాలను లేవనెత్తారు. రాష్టంలో ప్రస్తుతమున్న 1.5 సంతానోత్పత్తి రేటు భవిష్యత్తులో 2.1కి చేరుకోకపోతే రాష్ట్రం జనాభా సంక్షోభంలో పడే ప్రమాదం ఉందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆందోళనను ఆమె బలపరిచారు. ఈ సందర్భంగా సమాజంలో పెరుగుతున్న విడాకుల సంఖ్య పట్ల ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వివాహమైన కొద్ది కాలానికే, ఒకరిద్దరు పిల్లలు పుట్టిన తర్వాత దంపతులు విడాకులు తీసుకోవడం వల్ల ఆ పసిబిడ్డల భవిష్యత్తు అంధకారమవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.?ఈ సామాజిక సమస్యకు పరిష్కారంగా యువతకు కుటుంబ వ్యవస్థ ప్రాధాన్యతను మరియు భారతీయ సంప్రదాయాలను బాల్యం నుంచే వివరించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే కుటుంబ విలువలు బాధ్యతలు మరియు కలిసి ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం "కుటుంబ విలువలు-సంప్రదాయాలు" అనే అంశాన్ని విద్యా వ్యవస్థలో ఒక పాఠ్యాంశంగా చేర్చాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. యువతలో మారుతున్న జీవనశైలి వల్ల విడిపోవడమే పరిష్కారమనే ధోరణి పెరుగుతోందని దానిని అరికట్టాలంటే నైతిక విలువల బోధన అత్యంత ఆవశ్యకమని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఈ చర్చ సందర్భంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.
?

## కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి సీఎం వద్ద ప్రశంసలు

**-నెల్లూరు జిల్లాలో టాప్ త్రీ మీరే.. ప్రశంసించిన సీఎం చంద్రబాబు.**




కోవూరు /అమరావతి /విజ్ఞాన్ ).

కూటమి ప్రభుత్వం లో కోవూరు నియోజకవర్గం వర్గం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చేస్తున్న పనులు ను సీఎం చంద్రబాబు మెచ్చుకొని ప్రశంస లు జల్లు కురిపించారు,కీప్ ఇట్ అప్.. చాలా బాగా పనిచేస్తున్నారు. ఇదే మాదిరిగా ముందుకెళ్ళండి.. అంటూ నెల్లూరు నేతలను సీఎం చంద్రబాబు ప్రశంసించారు. గత రెండు రోజుల క్రితం అమరావతిలో నెల్లూరు నేతలతో ప్రత్యేకంగా మాట్లాడిన సీఎం చంద్రబాబు.. కొన్ని కీలక విషయాలను వారితో పంచుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధి, కార్యకర్తలతో సమన్వయం, పార్టీనేతలతో సమావేశాలు, సంక్షేమం తదితర విషయాలలో చక్కగా పనిచేస్తున్నారని చెప్పారు. మంత్రి నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆ ముగ్గురు నెల్లూరు నేతలను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. నెల్లూరు జిల్లాలో టాప్ త్రీ మీరేనంటూ కితాబిచ్చారు. ఆ ముగ్గురిలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మంత్రి నారాయణ, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఉన్నారు.

## అంగన్వాడీ సిబ్బందికి, కూటమి ప్రభుత్వం ఎంత మేలు చేసిందో తెలుసా...?

కందుకూరు విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్



అంగన్వాడీల 9 డిమాండ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం నెరవేర్చింది.చరిత్రలో తొలిసారిగా అంగన్వాడీలకు లిరెండుసార్లు వేతనాలు పెంచిన ఘనత చంద్రబాబు 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వంలో అంగన్వాడీలకు 4500 నుంచి 10,500 లకు జీతాలను పెంచి న్యాయం చేసింది. గత వైసిపి ప్రభుత్వంలో 10,500 నుంచి 11,500 కు.... అంటే కేవలం 1000 రూపాయలు మాత్రమే పెంచి మోసం చేసింది.చంద్రబాబు గారి పాలనలో.కొత్తగా 5000 మంది సహాయకుల నియామకంతో పాటు మినీ కార్యకర్తలకు టీచర్ పదోన్నతి కల్పించారు. వేసవిలో అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు 15 రోజులు సెలవులు ఇస్తున్నారు.రాష్ట్రంలో 58,204 మంది సిబ్బందికి 75 కోట్ల రూపాయలతో 5+ స్మార్ట్ ఫోన్లు ఇచ్చారు. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లింపుతో పాటు ఎన్నో ఏళ్లనాటి గ్రాట్యుటీ కల నెరవేర్చారు.5 వేల మినీ అంగన్వాడీలను పూర్తిస్థాయికి అప్గ్రేడ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వం మిగిల్చిన అప్పుల భారాన్ని కూడా తట్టుకుని కూడా ఉద్యోగుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. మా కూటమి ప్రభుత్వం

## వైభవంగా ఉప్పుటూరి వారి వివాహ వేడుక

**-హాజరైన మాజీ ఎమ్మెల్యేలు ప్రముఖులు**
**-అధిక సంఖ్యలో హాజరైన పాత్రికేయులు**


కందుకూరు విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్



సీనియర్ పాత్రికేయులు ఉప్పుటూరి మాధవరావు కుమారుడు రవి కిషోర్ బాబు - స్వాతి ల వివాహ మహోత్సవం కందుకూరులోని జనార్ధన స్వామి దేవాలయ కళ్యాణ మండపంలో గురువారం వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి మాజీ మంత్రి ఎమ్మెల్యేల మానుగుంట మహీదర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు, దివి శివరాం, బుర్రా మధుసూదన్ యాదవ్ సిపిఐ జిల్లా నాయకులు ఉప్పుటూరు ప్రకాష్ రావు సిపిఎం కురువృద్ధులు ముప్పరాజు కోటయ్య నాయకులు జి వెంకటేశ్వర్లు దాసరి మాలకొండ రాయుడు సిపిఐ నాయకులు ఆనందమోహన్ , టిడిపి నాయకులు దామా మల్లేశ్వరరావు, గుర్రం మాల్యాద్రి, వడ్లమూడి సురేష్, ఉప్పుటూరి శ్రీనివాసరావు, గోచిపోతుల మోషే, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్ ఉపాధి హామీ కోర్సు డైరెక్టర్ బాబురావు టిడిపి నాయకులు అడపా రంగయ్య వేణు గుర్రం మల్లికార్జున, సర్పంచులు ఆవుల మాధవరావు, కుమ్మర బ్రహ్మయ్య, వైసిపి నాయకులు ఇంటూరి మాధవరావు, గణేష్ గంగిరెడ్డి, వెంకట్రావు, రఫీ, కోవూరు సర్పంచి ఆవల మాధవరావు సర్పం కుమ్మర బ్రహ్మయ్య పాత్రికేయులు కొల్లూరి హరిబాబు, గాండ్ల శ్రీనివాసులు, నల్లమోతు సురేంద్ర, కొంగల నాగరాజు, బాజీ,చంద్ర, మాధవరావు, కిషోర్, సుధీర్, బొలిగర్ల మనోహర్, ద్రోణాధుల అజయ్, గుర్రం ఆదినారాయణ, బోయళ్ల మురళి, సుదర్శి నాగేశ్వరరావు, భీమన ప్రసాద్, కామేపల్లి రమణయ్య, మాల్యాద్రి, వంశీ, తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు కందుకూరు పట్టణంలోని పలుశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## విశ్రాంతి ఐ ఏ ఎస్ అధికారిదాసరి శ్రీనివాసులు ను మర్యాద పూర్వకంగాకలిసి డాక్టర్ ఎద్దు భాస్కర్

కోవూరు /నెల్లూరు (విజ్ఞాన్ ).



ఉమ్మడి రాష్ట్ర ఉన్నత స్థాయివిశ్రాంతి ఐ ఏ ఎస్ అధికారి, దాసరి శ్రీనివాసులు ను నెల్లూరు నగరములోని వెంకటేశ్వపురం కు చెందిన డాక్టర్ ఎద్దు భాస్కర్ వినిశ్రాంతి ఐ ఏ ఎస్ అధికారిని డి ఆర్ ఉత్తమ హోటల్ లో మర్యాద పూర్వకంగా కలిసి కొన్ని సమస్య లను ఆయన దృష్టిలో పెట్టడం జరిగింది..వెంటనే స్పందించి పరిష్కరిస్తానని చేయిస్తాననిచెప్పారు.

## మాజీ మంత్రి ప్రసన్నకు, కృతజ్ఞతలు తెలిపిన గ్రామ కమిటీ అధ్యక్షులు

కోవూరు /విడవలూరు /విజ్ఞాన్ )



మాజీ మంత్రి రాష్ట్ర పి ఏ సి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ వరిణి గ్రామ కమిటీ అధ్యక్షులు బండ్ల వెంకయ్య దండిగుంట గ్రామ అధ్యక్షులు ఈదూరు మల్లికార్జున మరియు కమిటీ సభ్యులు శుక్రవారం మాజీ మంత్రివైసీపీ రాష్ట్రపి ఏ సి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మరియు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావు ని నెల్లూరు లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారుప్రసన్న, చలపతి రావు లు నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేకానికి కృషి చేయాలని కమిటీ సభ్యులను కోరిన నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ఈకార్యక్రమంలో విడవలూరు మండల పార్టీ అధ్యక్షులు కాటంరెడ్డి నవీన్ రెడ్డి , వైసీపీ బూత్ కమిటీల కోవూరు నియోజకవర్గ అధ్యక్షుడు కొండూరు లక్ష్మీనారాయణ రెడ్డి వైసీపీ ఎస్ సి సెల్ కోవూరు నియోజకవర్గ అధ్యక్షులు అనపల్లి ఉదయ భాస్కర్ వైసీపీ ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు కాగుళ్ల చిన్న మస్తానయ్య అన్నం రామచంద్రయ్య బద్దిపూడి వెంకట్రావు పిడుగు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు..లి

## ఘనంగా మా టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య జన్మదిన వేడుకలు

ఒంగోలు 5/విజ్ఞాన దినపత్రిక



మా టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య జన్మదిన వేడుకలు గురువారం ఒంగోలులో సత్య కార్యాలయంలో ఘనంగా జరిగాయి.. సత్యాని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల వీరాంజనేయులు ,ప్రభుత్వ అధికారులు ,కొండేపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ,అభిమానులు నాయకులు ఘనంగా సత్యా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలతో, పూలమాలలతో, సత్కరించారు. అభిమానుల మధ్య ఎంతో అట్టహసంగా కేక్ కటింగ్ చేశారు భవిష్యత్ ల్లో వేడుకలు జరుపుకోవాలని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని మంత్రి దీవించరు.. పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలియజేసిశారు.కార్యకర్తలు అభిమానులు .ఎంతగానో సత్య పేరుపేరునా కొండేపి నియోజకవర్గ టీడీపీ నేతలు పాల్గొన్నారు..

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల సందడి..!

**-సర్వ దర్శనానికి 6 గంటల సమయం**

అమరావతి : తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతున్నది. శ్రీవారి దర్శనానికి 10 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు 6 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 63,772 మంది దర్శించుకున్నారు. 24,013 మంది భక్తులు తలనీలాలు సమర్పించకున్నారు. కానుకల ద్వారా హుండీకి రూ. 1.47 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.



